నంబాల గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్డు

నంబాల గ్రామం లో పల్లె ప్రకృతి వనం

ప్రగతి పథంలో నంబాల

రెబ్బెన: నంబాల గ్రామం లో బీటీ రోడ్డు

- గ్రామంలో శరవేగంగా అభివృద్ధి పనులు
- వీధివీధినా సీసీ రోడ్డు పనులు
- పూర్తైన పల్లె ప్రగతి పనులు
- ఆదర్శంగా నిలుస్తున్న గ్రామ పంచాయతీ
- అన్ని రంగాల్లో అభివృద్ధి

రెబ్బెన, డిసెంబర్ 1: నంబాల గ్రామ పంచాయతీ పల్లె ప్రగతి స్ఫూర్తితో అభివృద్ధి పథంలో దూ సుకుపోతున్నది. తెలంగాణ సర్కారు అందించిన నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ సరికొత్త రూపు సంతరించుకుంటుంది. పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం, డంపింగ్‌యార్డు, షెడ్గ్రిఏషన్ షెడ్ లతో పాటు గల్లీ గల్లీకి సీసీ రోడ్డులు, డ్రైనేజీలు ఏర్పాటు చేసి చుట్టు పక్కల గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుంది. తెలంగాణ సర్కారు అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ, చేపట్టిన అభివృద్ధి పనులు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. గత ప్రభుత్వాల హయాంలో అభివృద్ధికి దూరంగా ఉన్న పల్లెలు అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాయి. పల్లె ప్రగతి లో పల్లెల రూపురేఖలు మారుతున్నాయి. నంబాలలో 4200 జనాభా ఉండగా, 900 వందల గడప ఉంది. ఇం దులో 2600 ఓట్లు ఉన్నట్లు గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు.

• శరవేగంగా అభివృద్ధి పనులు...

నంబాల గ్రామ సర్పంచ్ చెన్న సోమశేఖర్ ఆధ్వర్యంలో పల్లె ప్రగతి పనులు వేగంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకరావటం జరిగింది. శ్మశానవాటిక, పల్లె ప్రకృతివనం, డంప్‌యార్డు, షెడ్గ్రివేషన్ షెడ్‌లు, మిషన్ భగీరథ ట్యాంకులు పూర్తి కావకడం తో కొత్త శోభ సంతరించుకొవటం జరిగింది. గ్రామంలొని చాలా కాలనీలలో సీసీ రోడ్డులు, డ్రైనేజీలు నిర్మించటం తో గ్రామస్థుల ఇబ్బందులు దూరం కావడం జరిగింది. గ్రామంలోని ప్రధాన రహదారి నిర్మాణం కోసం నిధులు మంజూరు అయి రోడ్డు పూర్తి కావటంతో ప్రధాన సమస్య తీరింది. గ్రామంలో ప్రతి రోజు చేపడుతున్న అభివృద్ధి పనుల కారణంగా గ్రామం మరింత అభివృద్ధి చేందనుంది. గ్రామంలోని పలు కాలనీ లలో సుమరు 1.50 కొట్ల రూపాయలతో సీసీ రోడ్డులు, 50 లక్షలతో డ్రైనేజీలు, అంతర్గత రోడ్డులు, అప్రోచ్ రోడ్డులను నిర్మించారు. 12లక్షలతో శ్మశనవాటిక, 2.30 లక్షలతో షెడ్గ్రిఏషన్ షెడ్, ఏన్ఆర్ఈజీఎస్ లో డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతివనం లను నిర్మించారు. నూతనంగా 14లక్షల రూపాయలతో ప్రైమరీ హెల్త్ సెంటర్, 5లక్షలతో గ్రంథాలయం, అవసరం ఉన్న ప్రతి దగ్గర సుమరు 10లక్షల రూపాయలతో మట్టి రోడ్డులు నిర్మించారు. నిరూపయోగంగా ఉన్న పలు స్కూల్‌లను పునరుద్ధరించారు. ప్రజల సహకారంతో పోచమ్మ తల్లి, ముత్యాల పోచమ్మ తల్లి ఆలయాలు నిర్మించారు. గ్రామంలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందిండం జరుగుతుంది. విద్యుత్ సమస్య పరిష్కరం కోసం వంగిన, విరిగిన స్థంబాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేశారు.

• పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి...

నంబాల గ్రామ పంచాయతీలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించడంతో గ్రామంలో పారిశుధ్యలోపం లేకుండాపొయింది. గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రతి రోజు పారిశుధ్యపనులు చేపట్టి, కాలనీలు, డ్రైనేజీలు శుభ్రం చేసి, బ్లీచింగ్ వేయడంతో పాటు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ చెత్తను డంపింగ్ యార్డుకు తరలిస్తుండడంతో ఈగలు, దోమల బాధ తప్పింది. సర్పంచ్ ఆదేశాలతో గ్రామంలోని విధులు, పరిసరాలు ప్రజలు శుభ్రంగా ఎంచువోవడంతో శుభ్రంగా కనిపిస్తున్నాయి.

అందరి సహకారంతో

అందరి సహకారంతో నంబాల గ్రామం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుంది. సీఎం కేసీఆర్ తలపెట్టిన పల్లె ప్రగతి లో నిధులు విరిగా వస్తుండటంతో పాటు గ్రామ సర్ప ంచ్ పట్టుదలతో పనులు చేస్తుండటంతో గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చేందుతుంది. గ్రామస్థులు కుడ పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుండటంతో పనులు సకాలంలో పూర్తి కావటం జరిగింది. ఇందులో భాగస్వామిని అయినందున చాలా సంతోషంగా ఉంది.

- కుమ్మరి రాజయ్య,
నంబాల గ్రామ పంచాయతీ

బాధలు దూరమైనవి...

తెలంగాణ సర్కారు గ్రామాల్లో అమలు చేస్తున్న అభివృద్ధి పనులతో గ్రామస్థుల బాధలు దూరం అయి అందరు సంతోషంగ ఉ న్నారు. గత పాలకుల హయంలో గ్రామంలో సరైన సీసీ రోడ్డులు లేక అవస్థలు పడే పరిస్థితి ఉండే ది. తెలంగాణ సర్కారు వచ్చిన తరువాత నిధులు అధికంగా మంజూరు చేస్తుండటంతో గ్రామంలో సీసీ రోడ్డులు, బీటీ రోడ్డులు, డ్రైనేజీలు ఏర్పాటు చేశాం. స్థానిక సర్పంచ్ అందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం చాలా సంతోషంగా ఉంది. గ్రామాల అభివృతధ్ధికి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి తోడ్పా టు అందించిన సర్కారుకు రుణపడి ఉంటాం.

- అడె శంకర్-నంబాల గ్రామ పంచాయతీ

అందరి సహకారంతో అభివృద్ధి

తెలంగాణ సర్కారు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పల్లె ప్రగతి తో పాటు గ్రామస్థుల సహకారంతో మా పల్లె అభివృద్ధి చెందింది. ప్రతి నెల సర్కారు అందిస్తున్న నిధు లతో వివిధ పనులు చేస్తు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. శ్మశానవాటిక, డంపింగ్‌యార్డు, పల్లె ప్రకృతివనం, షెడ్గ్రిఏషన్ షెడ్ లను పూర్తి చేసాం. గ్రామ పంచాయితి లోని పలు వార్డులలో సీసీ రోడ్డులు, డ్రైనేజీలు పూర్తి చేయటంతో పాటు అనేక అభివృద్ధి పనులు చేశాం. గ్రామ పంచాయతీలో ప్రతి ఒక్కరూ సహకారం అందిస్తుండడంతో ఉత మ గ్రామ పంచాయతీగా తీర్చిద్ధిడం కోసం కృషి చేస్తున్నా.

- చెన్న సోమశేఖర్, సర్పంచ్
,నంబాల గ్రామ పంచాయతీ

నంబాల గ్రామం లో పూర్తైన సబ్ సెంటర్

నంబాల గ్రామం లో నిండుకుండలా చెరువు

వాంకిడి: ఎయిడ్స్ ర్యాలీ తీస్తున్న ఆరోగ్య కేంద్రం సిబ్బంది

ఎయిడ్స్‌ను తరిమికొట్టాలి

వాంకిడి,అక్టోబర్ 1: ఎయిడ్స్ వ్యాధి భూతాన్ని తరిమికొట్టాలని, ఉన్నత శ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ వినాయ్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత శ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో దవాఖాన సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి నివారణకు కృషి చేయాలన్నారు. ఎయిడ్స్ బాధితులకు మందు కంటే సమాజ సానుభూతి, తోడ్పాటు అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో విస్తర్ణ అధికారి రవిదాస్, ఏఎన్ఎంలు, హెల్త్ సూపర్ వైజర్, ఆశ వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గెలుపుపై ధీమా

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, డిసెంబర్ 1: ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపు పై ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో పార్టీ నాయకులతో కలిసి పోలింగ్, ఎగ్జిట్ పోల్‌పై నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఫలితాల అనంతరం సంబురాల కోసం సిద్ధంగా ఉండాలని పార్టీ నాయకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గాదవేనీ మలేశ్, నియోజక వర్గంలోనొ పలు గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్ : ఎంపికైన విద్యార్థిని తో ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 1: జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని చౌదరి మహేశ్వరి ఎస్జీఎఫ్ఐ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 28న జిల్లా కేంద్రంలోని క్రీడా పాఠశాలలో నిర్వహించిన జోనల్ స్థాయి అథ్లెటిక్స్ షార్ట్ పుట్ పోటీల్లో అండర్ 17 బాలికల విభాగంలో మహేశ్వరి ఉత్తమ ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ నెల 05 నుంచి 07 వరకు వరంగల్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహేశ్వరిని ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయుడు బి.తిరుపతి, ఉపాధ్యాయులు, యాజమాన్య కమిటీ చైర్మన్ ప్రేమ్, కమిటీ సభ్యులు అభినందించారు.

కలకలం రేపిన జంట హత్యలు

• తండ్రిని హత్య చేయడంతో వెంబడించి చంపిన తనయుడు

ఆసిఫాబాద్,డిసెంబర్1: కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన జంట హత్యలు కలకలం రేపాయి. శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలోని బెస్తావాడలో జరిగిన రెండు హత్యలతో ఒక్కసారిగా జనం ఉలికిపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. బేస్తవాడకు చెందిన గుబుడే శ్రావణ్(40), బామ్నె శ్రీను (35) దారుణ హత్యకు గురైయ్యారు. బామ్నె శ్రీను గొడ్డలితో గుబుడే శ్రావణ్‌ను హత్య చేసి పారిపోతుండగా గమనించిన శ్రావణ్ కొడుకు అక్కడ పడవేసిన గొడ్డలితో శ్రీనును వెంబడించి బ్రహ్మణ్‌వాడ సమీపంలో తలపై నరికి దారుణంగా హత్య చేసి ప్రతీకారం తీర్చుకున్నాడు. ఒకే కాలనీలో ఎదురెదురుగా ఉంటున్న వీరి మధ్య గొడవలు ఉన్నట్లు సమాచారం. మనస్సులో కక్ష పెట్టుకొని కాలనీలో జరిగిన శుభాకార్యంలో పాల్గొన్న వీరి మధ్య గొడవ నెలకొన్నట్లు సమాచారం. శ్రీను కోపోద్రిక్తుడై శ్రావణ్‌ను హత్య చేసి పారిపోతుండగా శ్రావణ్ కుమారుడు వెంబడించి శ్రీనును హత్య చేశాడు. విషయం తెలుసుకున్న ఎస్పీ సురేశ్ కుమార్, డీఎస్పీ వెంకటరమణ, సీఐ రాజులు హత్యలు జరిగిన ఘటనా స్థలాన్ని పరిశీలించి హ్యతలకు గల కారణలు తెలుసుకుంటున్నారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి వివరాలను వెల్లడిస్తామని డీఎస్పీ తెలిపారు.